
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
21 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

## రాజకీయ నీడలో

# విద్యా 'దోపిడీ'



- నిజామాబాద్ జిల్లాలో అడ్డగోలుగా విద్యా వ్యాపారం
- నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్యాకేజీల పేరుతో కోట్ల సంపాదన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)** ఒకప్పుడు సమాజిక బాధ్యతగా, భావి భారత పౌరులను తీర్చిదిద్దే పవిత్ర దేవాలయాలుగా భావించిన విద్యాసంస్థలు, నేడు నిజామాబాద్ నగరం మరియు జిల్లా వ్యాప్తంగా పూర్తిగా లాభాపేక్ష వ్యాపార సామ్రాజ్యాలుగా రూపాంతరం చెందాయి. విద్యను అమ్ముకుని కోట్లు గడించడమే లక్ష్యంగా కొందరు చక్రం తిప్పుతుంటే, సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు మాత్రం రోడ్డున పడుతోంది.

**రాజకీయ నాయకుల అండదండలతో**

నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీల యజమానులే నేరుగా రాజకీయ రంగ ప్రవేశం చేయడం ఈ వ్యవస్థ అసలు దుస్థితికి కారణమవుతోంది. అధికార, విపక్ష పార్టీలకు చెందిన కొందరు కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు స్వయంగా విద్యాసంస్థల యజమానులుగా ఉండటంతో ఇక్కడ చట్టాలు, నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. రాజకీయ పదవుల అండదండలు ఉండటంతో ప్రభుత్వ నిబంధనలను, విజిలెన్స్ హెచ్చరికలను వీరు లెక్కచేయడం లేదు. ఎవరికి వారుగా రాజకీయ పార్టీల అండతో వ్యవస్థను శాసిస్తూ, విద్యా రంగాన్ని ఒక బడా వ్యాపార కూడలిగా మార్చేశారు.

**నిబంధనలకు తూట్లు**

కాలేజీల్లో కనీస సదుపాయాలు ఉండవు, అర్హత కలిగిన అధ్యాపకులు కరువయ్యారు. ప్రయోగశాలలు, గ్రంథాలయాల మాట దేవుడెరుగు, కనీసం నిబంధనల ప్రకారం ఉండాల్సిన మౌలిక వసతులు కూడా మృగ్యమయ్యాయి. నిబంధనలను తుంగలో తొక్కి, ఏ నిబంధన పాటించకుండా ఇష్టానుసారంగా కాలేజీలను నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తనిఖీలకు వచ్చే అధికారులను తమ రాజకీయ పలుకుబడితో శాసిస్తూ, లోపాలను కప్పిపుచ్చుకుంటూ కాలేజీలను నడిపిస్తున్నారు.

**ప్యాకేజీలు.. కోట్ల రూపాయల వసూళ్ల పర్వం**

విద్యార్థుల నుంచి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా, అదనపు ప్యాకేజీల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారు. యూనివర్సిటీ నిబంధనలను, ప్రభుత్వ ఉత్తర్వులను పూర్తిగా పక్కన పెట్టి, అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంజనీరింగ్ కాలేజీల యజమానులు తమ రాజకీయ అడుగులతో విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారు. చదువును వ్యాపారంగా మార్చి, నైతిక విలువలను కాలరాస్తున్న ఈ విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**తక్షణమే కావాలి కఠిన నియంత్రణ**

నిజామాబాద్ గడ్డపై దినదినానికి పెరుగుతున్న ఈ విద్యా వ్యాపార అరాచకాలకు అడ్డుకట్ట వేయకపోతే, భవిష్యత్ తరాలకు తీరనిద్రోహం చేసినట్లే అవుతుంది. విద్యా వ్యవస్థను పవిత్రంగా ఉంచడానికి, నిబంధనలను ఉల్లంఘించే కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని, రాజకీయ ముసుగులో దోపిడీ చేస్తున్న ఈ వ్యాపారవేత్తలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# 'ఇంటింటా హనుమాన్ జెండా'

- ఇంటింటా హనుమాన్ జెండా అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన
- రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరివార్ జిల్లా భాధ్యులు డాక్టర్ రమణాచారి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** రామాయణం, భారతం, భగవద్గీత గ్రంథాలను వారసత్వసంపదగా భావితరాలవారికి వాటి గొప్పతనాన్ని తెలిపినప్పుడే హిందుత్వం అనేది ఫరిడవిల్లుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరివార్ జిల్లా భాధ్యులు డాక్టర్ రమణాచారి అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా హనుమాన్ జెండా అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కరీంనగర్ పట్టణంలోని కట్టరాంపూర్ వినాయకనగర్ లో గత 29 సంవత్సరాలుగా వినాయకనవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటి పై హనుమాన్ కాషాయజెండా రెపరెపలాడలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు డాక్టర్ రమణాచారి, సీపీ నిరంజనాచారి, 10వ డివిజన్ కార్పోరేటర్ సౌగాని కొమురయ్య, సాన్వి విద్యాసంస్థల అధినేత యెర్రంశెట్టి మునీందర్, మాజీకార్పోరేటర్ మర్రిభావన సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు. ముందుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ... ఇంటింటా హనుమాన్ జెండా అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గడపలోపలే కులం, గడపదాటితే హిందువులం అని చాటిచెప్పాలని పిలుపు నిచ్చారు. హిందుత్వాన్ని నీరుగార్చడానికి విదేశీకుట్రలు ఎన్నో జరుగుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనిస్తూ వాటిని తిప్పి కొట్టాలని సూచించారు. రామాయణం భారతం భగవద్గీత లాంటి గ్రంథాలను మన వారసత్వ సంపదగా పిల్లలకు అందించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందని అభిప్రాయ పడ్డారు. అనంతరం నిరంజనాచారి మాట్లాడుతూ... హిందుత్వం పై మూకుమ్మడి దాడి జరుగుతుందని, పిల్లలకు టీవీ సీరియల్స్ చూపెడుతూ కాలయాపన చేసే కాలం కాదని, హిందుత్వం కోసం ప్రాణాలను వదిలిన ఛత్రపతి శివాజీలాంటి వీరగాథలను తెలపాలన్నారు. చిన్నపిల్లల పాఠ్యాంశాల దగ్గరినుండి మొదలుకుని తినేతిండి వరకు ప్రతి అంశంలో ఎడారి దేశస్థులు కుట్రలు పన్నుతున్నారనే విషయాన్ని ప్రతి హిందువు గుర్తించాలన్నారు. అప్రమత్తంగా ఉంటు వారు చేస్తున్న కుట్రలను తిప్పకొట్టాలని సూచించారు.ప్రతి ఇంటిపై హానుమాన్ జెండా అనే కార్యక్రమం చాలా గొప్పనైన కార్యక్రమమని అది కట్టరాంపూర్ కే పరిమితం కాకుండా ప్రతి హిందువు ఇంటి పై కాషాయం జెండా ఎగరాలని సాన్వి విద్యాసంస్థలఅధినేత మునీందర్ అభిప్రాయపడ్డారు. అనంతరం నిర్వహించిన పల్లకీసేవ కార్యక్రమం ఆద్యంతం శోభాయమానంగా కొనసాగింది. కాలనీవాసులు భజనలు నిర్వహిస్తు ఇంటింటికి వెళ్లి హనుమాన్ ధ్వజాలను మేళతాళలతో కాలనీ అంతా పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి రూపకల్పన, దాతగా వ్యవహరించిన పురోహితులు గోపికృష్ణ శర్మను కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమం లో మహిళలు, పిల్లలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, సెప్టెంబర్ 20, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ రావుల చెరువుకట్టలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గణపతి హోమంలో ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గ ప్రజలందరీకి, పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా వాసులందరికీ, రాష్ట్ర ప్రజలందరీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు కోరిన కోరికలు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు అనుకున్న పనులన్నీ సజావుగా జరిగేలా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ బాగుండాలి అందులో మేముండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధిని ముందుకు తీసుకెళు తున్నామని అన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరికీ పట్టాలను ఇవ్వాలని ఇవ్వాలని గోదావరిఖని, మంచిర్యాల్, మందమర్రి గాని అదేవిధంగా కొత్తగూడెం గాని ఇల్లందు గాని ఇంకా మిగిలిపోయిన సింగరేణి స్థలాల సంబంధించి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని వెనివెంటనే వారికి పట్టాలు చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విక్రమార్క ఆదేశించడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి కార్యక్రమం ఎక్కడ కూడా విఘ్నం కలగకుండా పేదవాడి ఇల్లు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకునే విధంగా సొంత ఇంటి కల నెరవేర్చుకునే సంకల్పంతో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే విధంగా పేదవారికి సమావేశం అనే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ఆ గణేశుని ఆశీస్సులు కోరుతూ లోకకల్యాణం గురించి రాష్ట్ర కల్యాణం గురించి ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, మండల కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ గణనాథునికి 108 రకాల ప్రసాదాల సమర్పణ

### శ్రీ వినాయక స్వామికి ఉండాలంటే అత్యంత ప్రీతికరం

### తొమ్మిది రోజులపాటు సందడిగా ఉంటుంది



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : శ్రీ గణనాథుడు అంటే సకల బాధల నుండి విముక్తి కల్పించేవారని, విఘ్నాలను తొలగించి చక్కని విద్యను అందించేవారని ఉజ్వలమైన భవిష్యత్తును ప్రసాదించేవారని తెలిపారు. సంతోష్ నగర్ లోని సంతోషిమాత దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు మాట్లాడుతూ... శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఇందులో భాగంగా శ్రీ మహాగణపతికి సుమారు 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని, భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సంతోష్ మాత దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణనాథునికి ఈ కార్యక్రమాన్ని చే పట్టడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, గణనాథునికి ఇష్టమైనటువంటి ఉండ్రాళ్ళు, మోధకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయాసం తదితర ప్రసాదాలను తయారు చేసి, పలు పండ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ మాత దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, డైరెక్టర్లు ప్రత్యేక ఆహ్వానితులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గొట్టే కమలకు ఎమ్మెల్యే నివాళులు

శంకరపట్నం, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): మండలంలోని మెట్పల్లి గ్రామ ఉపసర్పంచ్ గొట్టె మధు తల్లి కమలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆమె సేవలను, కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లి మృతి పట్ల కుంగిపోకుండా మధు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామి కావాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, డీసీసీ కార్యదర్శి గట్టు తిరుపతి, హుజూరాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, గ్రామ సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర హోంశాఖ శాఖ సహాయ మంత్రిని కలిసిన చిట్నేని శ్రీనివాస్ రావు



ముస్తాబాద్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) సిరిసిల్లలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నీ సిరిసిల్లలో కలిసి గూడెం మాజీ సర్పంచ్ చిట్నేని శ్రీనివాస్ రావు ఎస్సీ కాలనీలో రోడ్డు గురించి వివరించడం జరిగినది. వెంటనే సంబంధిత అధికారులకు ఫోను ద్వారా ఎంపీ బండి సంజయ్ తెలియజేయడం జరిగింది గ్రామ ప్రజల తరపున బిజెపి కుటుంబ సభ్యుల తరపున కేంద్ర మంత్రి వర్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు శ్రీనివాసరావు

## వీణవంక లో గణేష్ మండపాల వద్ద సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన యఫ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి..



వీణవంక సెప్టెంబర్ 20 (జనంసాక్షి) వీణవంక గణేష్ మండపాలు వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను వీణవంక ముద్దు బిడ్డ యఫ్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి మండల కేంద్రంలో పది మండపాలను,తోపాటు రామకృష్ణాపూర్,లక్ష్మక్కపేట,రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి,గ్రామాలలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి,ఆదివారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని,ఈ సందర్భంగా పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి శాంతి సమృద్ధులు,అందించాలని వర్షాలు కురుసి రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో రైతులు ఉండాలని విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడుగురి సమ్మిరెడ్డి కి తీవ్ర గాయాలు కాగా వారిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వారి వెంట మనోహర్ రావు,మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్,మాజీ కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ హమీద్,మేకల సమ్మిరెడ్డి,అబ్దుల్ కరీం,మతెన శ్రీధర్, దాసరపు లోకేష్,దాసరపు చందు, దాసరపు వంశీకృష్ణ,పస్తం కుమారస్వామి,సిరిగిరి రాజశేఖర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో మేయర్ మహంకాళి స్వామి ప్రత్యేక పూజలు

యైటింక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): రామగుండం నగరపాలక సంస్థ 18వ డివిజన్ పరిధిలోని అల్లూరు రోడ్ నంబర్ వన్‌లో వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రామగుండం మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం నంబర్ వన్ వినాయక మండపాన్ని సందర్శించి శ్రీ వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి, మారెల్లి రాజిరెడ్డి, సుశీల, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ జక్కుల దామోదర్, బండ రమేష్ రెడ్డి, మారం కుమార్ యాదవ్, పరకాల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వినాయక కమిటీ సభ్యులు దేవనపల్లి సురేందర్, బండారి శివ, వంగర లింగమూర్తి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## ముస్తానిపేటలో నరేంద్ర మోదీ ప్రజా సేవ ప్రస్థానానికి 25సంవత్సరాలు సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానానికి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్తానిపేట గ్రామంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల రంగురంగుల ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి పద్మా వీరారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారేవేని దివ్య రాజు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, దాసరి లావణ్య శ్రీనివాస్, సారా రామశంకర్, ఎల్క రేణుక, నర్సింగరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జిల్లా సభ్యురాలు కొలనూరు ముత్తవ్వ, అలాగే మారేవేని శ్రీశైలం, నరిగెం మహేశ్, మారేవేని తిరుపతి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్లుగా రుద్రంగి మండల కేంద్రంలోన చెందిన ముగ్గురికి అవకాశం



రుద్రంగి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) రుద్రంగి మండల కేంద్రంలోని సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) సింగిల్ విండో డైరెక్టర్లుగా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తర్రె మనోహర్,సనుగుల గంగాధర్,ధర్నా మల్లేశం లను నామినేట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రుద్రంగి మండల కేంద్రం నుండి సనుగుల సొసైటీకి మూడు డైరెక్టర్ పోస్టులు ఉండగా కాంగ్రెస్ పార్టీ విధేయతలను ప్రభుత్వం నామినేట్ చేసింది.ఈ సందర్భంగా నూతనంగా నామినేట్ అయిన డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. తమను డైరెక్టర్లుగా నియమించినందుకు వేములవాడ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, సహకార రంగంలో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని,సొసైటీ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి నిరంతరం పాటుపడతామని తెలిపారు.

## ఆమరణ నిరాహార దీక్షకు అక్కెం నాగరాజు సిద్ధం

### సెప్టెంబర్ 21 నుంచి దీక్ష.. అనంతారం బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణమే ప్రధాన డిమాండ్

### "రోడ్లు వద్దు.. ఓట్లు ముద్దు" అంటూ ఎమ్మెల్యేకు ప్రశ్న



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): అనంతారం బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటంపై అక్కెం నాగరాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.గతంలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా అనంతారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని నాగరాజు తెలిపారు. అయితే హామీ ఇచ్చిన నెల రోజుల గడువు ముగిసినా పనులు ముందుకు సాగలేదని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా "రోడ్లు వద్దు.. ఓట్లు ముద్దు" అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలు, వారి ఓట్లు గుర్తుకొస్తాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో మాత్రం జాప్యం జరుగుతోందని విమర్శించారు. అనంతారం బిక్కవాగు బ్రిడ్జి సమస్యపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అనంతారం?రహీంఖాన్‌పేట రోడ్డు అధ్వానంగా మారడంతో మోడల్ స్కూల్ విద్యార్థులు, రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్రిడ్జికి ఇరువైపులా రాకపోకలకు ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు.ఇప్పటికే ఇచ్చిన నెల రోజుల గడువు ముగిసిన నేపథ్యంలో సెప్టెంబర్ 21 నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతున్నట్లు అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## ఇల్లంతకుంట రోడ్ల సమస్యలపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం: సావనపెల్లి రాకేష్



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): ఇల్లంతకుంట మండలంలోని ప్రధాన రహదారులు గుంతలమయమై ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించడం లేదని అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సావనపెల్లి రాకేష్ ఆరోపించారు. గతంలో రోడ్ల సమస్యపై నిరాహార దీక్షలు చేపట్టినా పరిష్కారం కాలేదన్నారు. అనంతారం సర్పంచ్ ఒల్లాల రజిత?వెంకటేష్ గౌడ్, వల్లంపట్ల గ్రామ యువకులు, ప్రజలు సొంత ఖర్చులతో గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం అభినందనీ యమన్నారు. ఈ నెల 27న ఇల్లంతకుంట నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టి, 28న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని రాకేష్ తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు, యువకులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గణేష్ నిమజ్జనం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి

## మండపాల నిర్వాహకులతో సీఐ రంజిత్ రావు

**- ఎస్సై చంద్రకుమార్ సమన్వయ సమావేశం**

**- డీజే లు నిషేధం. హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, సీఐ పోన్నమనేని రంజిత్ రావు,ఎస్సై చంద్రకుమార్ సూచించారు. ప్రశాంతంగా,సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులతో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు,ఎస్సై చంద్రకుమార్ పాల్గొని, గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా నిర్వాహకులు పాటించాల్సిన శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ,డీజే వినియోగం, విద్యుత్ భద్రత, ఊరేగింపు మార్గంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ టి రమేష్,తహసిల్దార్ బహిరుద్దీన్,ఏఈ కిషోర్,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్,మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,అదుపు తప్పితే కఠిన చర్యలు తప్పవని సిఐ రంజిత్ రావు ఎస్ఐ చంద్ర కుమార్ హెచ్చరించారు.







# సుల్తానాబాద్‌లో గణేశుడికి మహా నైవేద్యం

## - 171 నైవేద్యాలు సమర్పించిన భక్తులు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** ఆది దేవుడైన గణేశుడికి భక్తులు మహా నైవేద్యం సమర్పించారు, 171 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తిని చాటుకున్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవన్ లో గణేశుడి వద్ద జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ప్రత్యేకంగా తయారు చేసిన వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య భవన్ భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.గణేషుడు వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , కొమురవెల్లి అక్షిత హరీష్ దంపతులు పూజలో పాల్గొనగా అర్చకులు పారువెల్ల అభిషేక్ శర్మ దంపతులచే పూజలు చేయించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,ఆర్యవైశ్య సంఘం నాయకులు,భక్తులు పాల్గొన్నారు.



# సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసింది..

## - కోల్ ఇండియా మాదిరిగా జేబీసీసీఐ సంఘాలకు సమాన అవకాశం కల్పించాలి..

## - వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను పంపిణీ చేయాలి..

## - బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఏరియా-1 ఏరియా వర్క్‌షాప్ అడిషనల్ జనరల్ మేనేజర్ (ఈ అండ్ యం) జితేందర్‌సింగ్‌కు బీఎంఎస్ వినతీపత్రం అందించారు.అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల కాల పరిమితి ముగిసిన నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు జేబీసీసీలో ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక సంఘాలకు కోల్ ఇండియా (సీఐఎల్) మాదిరిగా సమాన ప్రాతినిధ్యం,సమాన హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.కోల్ ఇండియాలో అనుసరిస్తున్న విధానాన్ని సింగరేణిలో అమలు చేయాలని గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు జేబీసీసీఐ ప్రాతినిధ్య సంఘాలన్నింటినీ అధికారిక సమావేశాలు,చర్చలు,కార్మికుల సంక్షేమం సేఫ్టీ, మైన్స్ కమిటీ వెల్ఫేర్, సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ, కార్మిక సంక్షేమానికి సంబంధించిన ఇతర సమావేశాలకు సమానంగా ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.జేబీసీసీలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి సంఘానికీ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సమాన అవకాశం ఉండాలన్నారు. గతంలో కూడా ఎన్నికలు జరిగే వరకు ఇటువంటి విధానాన్ని అనుసరించిందన్నారు.అదే ప్రజాస్వామ్య పద్ధతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ కోరారు. ఆర్థిక సంవత్సరం ముగిసిన లాభాలను ఇప్పటివరకు ప్రకటించకుండా జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యంపై అసంతృప్తి,అశాంతితో కార్మిక కుటుంబాలు ఉన్నాయని, కార్మిక పిల్లల చదువులకు కార్పొరేట్ కళాశాలల ఫీజు హాస్టల్ ఫీజులు చెల్లించుటకు అవస్థలు పడుతున్నారని కార్మిక కుటుంబాల ఆర్థిక ప్రయోజనం జాప్యం లేకుండా ప్రకటించాలన్నారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సత్తయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, మేడ రామ్మూర్తి ఏరియా కార్యదర్శి,తుమ్మ గట్టయ్య, పిట్ కార్యదర్శి,పల్లె శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, దీశెట్టి అంజయ్య, వేముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాలలో శ్రమదానం..

## - పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్న పాలకవర్గం



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీ పరిధిలో 'స్వచ్ఛతా హి సేవ - 2026' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 10వ విడత శ్రమదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 'మన ఊరు - మన బాధ్యత ' 'పరిశుభ్రమైన వెలిచాల - ఆరోగ్యకరమైన వెలిచాల' అనే నినాదంతో సర్పంచ్ వీర్ల నర్సింగరావు, పాలకవర్గం సభ్యులు ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం గ్రామ పరిధిలోని 6వ వార్డు, దుర్గమ్మ గడ్డ ప్రాంతంలో ఈ శ్రమదానం జరిగింది. రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ శ్రమదానంలో భాగంగా గ్రామ సర్పంచ్, పాలకవర్గం గ్రామంలోని మహిళలు, యువకులు, పెద్దలకు పరిసరాల పరిశుభ్రత, తడి-పొడి చెత్త విభజన, దోమల నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ చైతన్యవంతంగా ముందుకు సాగుతున్నారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందితో పాటు మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛతా నినాదాలతో ర్యాలీ నిర్వహించి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లమల వసంత, వార్డు సభ్యులు జక్కుల బాబు, పొన్నం రాకేష్, కాడే స్వరూప, పెట్టం పద్మ, దైవాల పరుశు రాం గ్రామస్తులు పాల్గొన్నారు అని పెట్టండి.

# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులను జరుపుకోవాలి

## - మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్ ఎం.డి. మొయిజ్



**రామడుగు(జనంసాక్షి):** భక్తిశ్రద్ధలతో అందరూ కలిసి మెలిసి వినాయక నవరాత్రులను జరుపుకోవాలని సర్పంచ్ ఎం.డి. మొయిజ్ పిలుపునిచ్చారు. గ్రామంలోని వివిధ వినాయక మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముదిరాజ్ కింగ్స్ యూత్ అసోసియేషన్,ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంకా పలు మంటపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రుల సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆధ్యాత్మికతతో పాటు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ రాజు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ముదిరాజ్ కింగ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యు లు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాలికల ఆత్మరక్షణకు కరాటే దోహదం చేస్తుంది

## - వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు



**వేములవాడ(జనంసాక్షి):** నేటి సమాజంలో బాలికలకు ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరికీ అవసరమని వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. విద్యార్థులు చిన్న వయసులోనే కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని ఓకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. కుమ్మితే కటాస్, కిక్ బ్యాలెన్సింగ్ తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన దాదాపు 40 మంది విద్యార్థులు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, మెరూన్ బెల్టులు సాధించారు. అనంతరం డీఎస్పీ తన చాంబర్‌లో విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాదని, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచుతుందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తాయని, తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ డీఎస్పీ శ్రీనివాసులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ కనకరపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శం

**○ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు ○ సఫాబైతుల్ మాల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో సీరతున్నబి టాలెంట్ టెస్ట్**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**
మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి ఆదర్శమని మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్క రించుకొని ఆదివారం పట్టణంలోని చింతల వాడ క్రిస్టల్ గెస్ట్ హౌస్ లో.. సఫాబైతుల్ మాల్ పెద్దపల్లి జిల్లాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మౌలాన లయీఖుల్లా, మౌలాన ఇంతియాజ్ ఖాన్ అసాధిల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 200మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ సఫా బైతుల్ మాల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రతిఏటా మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను రాబోయే తరాలకు,యువతకు తెలపాల్సిన బాధ్యతను విద్యార్థుల మేదస్సు పెంచేందుకు సీరతున్నబి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయ మని మౌలాన ఇంతియాజ్ ఖాన్ అసాధిని అభినందించారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా,చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులకు




త్వరలో బహు మతులు ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి షఫీక్, మౌల్వి ఫైజాన్,మౌలాన సాబీర్ ఆలం, హాఫిజ్ ఆమెర్,ఖత్మె నబువ్వత్ కరీంనగర్ కార్యకర్తలు కలీమ్ షరీఫ్, ముఖర్రం, మహమ్మద్ రఫీ, హాఫిజ్ అబ్దుల్ రాఫె తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు నేషనల్, ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ న్యాకో వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డి ఎం అండ్ హెచ్ యస్ ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ ఆవరణంలో, మరియు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, గ్రామంలో జన జాగృతి వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాజాత టీం టు వారిచే పల్లె సుద్దులు నాటిక మరియు హెచ్ఐవి ఎయిడ్స్ పై తమ పాటల ఆటలా ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు సంబంధిత శాఖ లింకు వర్కర్స్ పాల్గొన్నారు. కళాకారులు గడ్డం రమేష్ బృందం పాటలు ఆలపించారు.



## సీనియర్ జర్నలిస్టు సాదుల సుగుణాకర్‌కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
నాలుగు దశాబ్దాలుగా సీనియర్ పాత్రికేయులుగా,ప్రముఖ దినపత్రికల్లో సేవలందిస్తూ, ప్రతినిత్యం ప్రజా సమస్యలను తన కథనాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన సీనియర్ జర్నలిస్టు సాదుల సుగుణాకర్ ను,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,అంతటి అన్నయ్యగౌడ్, పుష్పలత దంపతులు ఘనంగా సన్మానించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై స్పందిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా అనేక ప్రత్యేక కథనాలు రాశారని వారు కొనియాడారు. పాత్రికేయ రంగంతో పాటు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సుగుణాకర్ తనవంతు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. మరింత బాధ్యతతో ప్రజల పక్షాన పనిచేయాలని కోరారు.



## కబడ్డీ జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు విశేష స్పందన

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ధర్మయ్య కరుణాకర్ రెడ్డి లు తెలిపారు. ఎంపిక పోటీలకు ఆతిథ్యమిచ్చిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆల్ఫోర్స్ ప్రిన్సిపాల్ సత్యం,వ్యాయామ ఉపాధ్యాయులు,దాసరి రమేష్, ప్రణయ్,దాసరి ప్రసాద్, ఆలేటి సంపత్,గెల్లు మధుకర్ యాదవ్,మహమ్మద్ షఫీ,కిషోర్, రాజేందర్ ప్రసాద్,శివ,పిట్ట భాస్కర్,తదితరులున్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణానికి చెందిన భూమ్ నగర్ నివాసి బరిదల ఆనంద్(39) అనే వ్యక్తి, అనునతను ఆదివారం తన (ఎడిఎం ఎస్)కంపనీ



ఛార్జింగ్ స్కూటీపై కమాన్ చౌరస్తా వైపు నుండి కునారం చౌరస్తా వైపుకు వస్తుండగా జకోటియా పెట్రోల్ బంక్/ ఇండియన్ బంక్ వద్దకు చేరుకొనేసరికి అతనికి వెనకాలే కరీంనగర్ వైపు నుండి గోదావరిఖని వైపుకు వస్తున్న ఎ పి 16 టీజీ 9468 నెంబర్ గల లారీని నడుపుతున్న దాని డ్రైవర్ కాసిపేట సతీష్, గోదావరిఖని అనునతను లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ స్కూటీని వెనకాల నుండి ఢీకొట్టగా ఆనంద్ స్కూటీయుక్తంగా కింద పడగా లారీ వెనుక టైరు, అతని తలపై నుండి ఎక్కగా అతని తల కు తీవ్ర రక్త గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆనంద్ పెద్దపలి కునారం చౌరస్తా వద్ద ప్రైవేట్ అపోలో డయాగ్నోస్టిక్ సెంటర్ నడుపుతూ జీవించేవాడు, మృతుడి భార్య శారదా నర్సు గా పనిచేస్తుంది .వారికి ఒక కొడుకు మృతుడి నాన్న అయినా మధు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ ఐ కే నరేష్ తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**○ మున్సిపల్ చైర్మన్ బిరుదురు రాధాకృష్ణ**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సూచించారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని జవహర్ నగర్ భవాని యూత్ క్లబ్ నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల కరుణాకర్,ఆకుల అంజయ్య, భవాని యూత్ క్లబ్ సభ్యులు ఆకుల విష్ణువర్ధన్,దున్నపోతుల మధు, కొయ్యడ సాయి,శివకుమార్ ఆకుల జయవర్ధన్,శెట్టి శ్రీనివాస్, దేవానంద, సాయికిరణ్,యూత్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతిభకు పట్టం!! సేవలకు ప్రశంస!!

**○ విధేయతకు ఘన సన్మానం ○ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆకుల కిషన్ స్వప్న కుమారి**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 20(జనంసాక్షి) :**
ఉపాధ్యాయులుగా అంకితభావంతో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఇద్దరు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు,ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్క రించుకొని సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావ్, నేతృత్వంలో మండలంలోని 32 మంది ప్రతిభ గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. మండలంలోని చిన్నబొంకూర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఆకుల కిషన్, స్వప్న కుమారీలను ఉత్తమ ఉపాధ్యాయులుగా తమ ప్రతిభను గుర్తించి ఎంపిక చేశారు. అందులో భాగంగా శనివారం






జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వీరి సేవలను గుర్తించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు చేసిన సేవలను కొనియాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంస పత్రంతోపాటు శాలువాతో ఘనంగా స త్క రిం చా రు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఎంపీడీవో దివ్యదర్శనరావు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య,వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ప్రిన్సిపాల్ గోల్డ్ బల్బీర్ కౌర్,తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా గ్రామానికి చెందిన రాజయ్య తో పాటు మాజీ సర్పంచ్ రాజు హర్షం వ్యక్తం చేశారు.

# సుందరగిరి గ్రామపంచాయితీలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి

**చిగురుమామిడి సెప్టెంబర్ 20(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వరంగల్ వారు,మేడికోవర్ జనరల్ హాస్పిటల్ వరంగల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ 21న సోమవారం ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 01గంటల వరకు ఉచిత కంటి,జనరల్ ఫిజీషియాన్ డాక్టర్ చే మిడికవర్ వారు బీపీ,షుగర్,థైరాయిడ్,ఈసీజి జనరల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకి ఉచిత వైద్య శిబిరం అందించే సేవలు ఎంతో మేలు చేస్తుందని, కార్పొరేట్ హాస్పటల్లో ఇవే పరీక్షలకు వేలకు వేలు బిల్లులు అవుతాయి అన్నారు.డాక్టర్లు మన గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మన ఆరోగ్య పరిస్థితి డాక్టర్లు చెపుతారు .ఈరోజుల్లో మనం తినే ఆహారాన్ని బట్టి అనేకమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,ఆధునిక ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో డాక్టర్లు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని, వయసుకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి బీపీ,షుగర్,థైరాయిడ్ వంటి ఆరోగ్య సమస్యలు చాలా వస్తున్నాయి కాబట్టి వాటిపై అవగాహన కార్యక్రమాలు వైద్య శిబిరాలు చేపడుతున్నామని,సీజన్ వ్యాధులు పట్ల పరిశుభ్రత మరియు ముందస్తు జాగ్రత్తలు అవగాహన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా తెలిపారు.

**ఉచిత కంటి పరీక్షలు**

కంటిలో దుర్మాంసము పెరిగితే ఉచిత ఆపరేషన్, ఉచిత రక్తపరీక్ష లు,ఉచిత స్కానింగ్,ఉచిత భోజన వసతి కలదు. సోమవారము నాడు ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 01గంటల వరకు ఉచిత కంటి పరీక్ష బీపీ పరీక్షలు నిర్వహించ బడును. మెడికవర్ హాస్పిటల్ వారు అనుభవముగల జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చే



ఈసిజి,బిపి,షుగర్ పరీక్షలు, జనరల్ పరీక్షలు చేసి మందులు ఇస్తామని,సుందరగిరి గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించ బడును సుందరగిరి గ్రామ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరారు.ఆపరేషన్ చేసుకునే వారిని మా శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ వాహనంలో ఉచిత ప్రయాణం సౌకర్యముతో ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు.



# అంతగిరి పోచమ్మ దేవాలయంలో 27న మహాశక్తి యాగ మహోత్సవం

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండలం అంతగిరి గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానంలో ఈ నెల 27న మహారుద్ర, మహాఛండీ సహిత మహాశక్తి యాగ మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు దేవస్థానం చైర్మన్ కోలపురి అంతగిరి, సర్పంచ్ నవీన్, ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి మారుతిరావు తదితరులు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ నెల 27న జరిగే మహాశక్తి యాగ మహోత్సవానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, ఇల్లంతకుంట పాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఎ. సత్తయ్య, రాజు, సత్తయ్య, శ్రీకాంత్, కిషన్, ముత్యం, ఒగ్గు రమేష్, యాస తిరుపతి, సింగిరెడ్డి లక్ష్మి, భారతి, భాగ్యలక్ష్మి, ఎలుక అనిల్ కుమార్, లక్ష్మారెడ్డి, నవీన్ రెడ్డి, ఎలుక రామస్వామి, బంగారు ఆంజనేయులు, రంగు రజని, ముస్కు ఉపేందర్ రెడ్డి, బండారి రమేశ్, గోపు మల్లారెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**చొప్పదండి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలోని కాట్నపల్లి, రుక్మాపూర్,చాకుంట, చొప్పదండి, అర్నకొండ గ్రామాలలోని వినాయక మండపాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్థానిక నేతలతో కలిసి సందర్శించి విఘ్నేశ్వరుడి దర్శనం చేసుకొని ఆయా గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస -గంగయ్య గౌడ్,కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి -తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్,గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు ఎన్నం మనోహర్, మునిగాల చందు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖలో పదోన్నతులపై విచారణ జరపాలి

## ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు ప్రమోషన్లు నిలిపివేయాలి: కే.శి. పెద్ది శ్రీధర్‌రాజు



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 20, (జనంసాక్షి)** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖలో ఇటీవల జిల్లా బీసీ అభివృద్ధి అధికారులకు డిప్యూటీ డైరెక్టర్లుగా కల్పించిన పదోన్నతులపై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కే.శి. పెద్ది శ్రీధర్‌రాజు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న డిప్యూటీ డైరెక్టర్ పోస్టులకు జిల్లా బీసీ అభివృద్ధి అధికారులకు పదోన్నతులు కల్పించిన వ్యవహారంలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో అధికారులుగా పనిచేసిన సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై విచారణ పూర్తికాకముందే పదోన్నతులు ఇవ్వడంపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరారు.కరీంనగర్, నల్లగొండ, హనుమకొండతో పాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని అన్నారు. పదోన్నతుల కోసం తప్పుడు సమాచారం సమర్పించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోపణలపై విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత పదోన్నతులను నిలిపివేయాలని బీసీ సంక్షేమ సంఘం తరపున కోరుతున్నట్లు శ్రీధర్‌రాజు తెలిపారు.



# 11వ డివిజన్‌లో ఘనంగా వినాయక మండపాల సందర్శన

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ ఆకుల నర్మద, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ 11వ డివిజన్ పరిధిలోని కట్టరాంపూర్, అయోధ్య కాలనీ, వాసుదేవ కాలనీ, రెడ్‌హిల్స్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కాలనీవాసులు, మండపాల నిర్వాహకులు ఆకుల నర్మద, ఆకుల నరసన్నలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆకుల నర్మద మాట్లాడుతూ... వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో 11వ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని, విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఆకుల నరసన్న మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించుకోవాలని, పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. కరీంనగర్ ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా ఉండాలని గణపతి దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలకు చెందిన ప్రజలు, మహిళలు, యువకులు, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘఅధ్యక్షుడిగా రాయిశెట్టి శ్రీనివాస్

వీణవంక సెప్టెంబర్ 20(జనం సాక్షి) వీణవంక మండల కేంద్రంలోవీణవంక,కనపర్తి రెండు గ్రామాల మత్స్యకారులతో ఏర్పడిన వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు,స్టేట్ కోపరేటివ్ సొసైటీ సూచనతో ఎన్నికల అధికారిగా అసిస్టెంట్ రిజిస్టర్ శివ నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఆదివారం నిర్వహించారు.వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలలో 9మంది సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షులుగా రాయిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మేడవేన సాగర్, కార్యదర్శిగా మోటం విష్ణుమూర్తి, డైరెక్టర్లుగా కొండిల్ల దేవేందర్,చుక్కల రవీందర్,చొప్పరి సతీష్,మోటం సంపత్,రాయిశెట్టి సతీష్,రాయిశెట్టి సంపత్ ల ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘ



సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ, నూతనంగా ఎన్నికైన వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మత్స్య సహకార సంఘ బలోపేతానికి కృషి చేస్తామని, మాకు అవకాశం ఇచ్చిన సభ్యులందరికీ,మత్స్య సహకార సంఘ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారుల కుల సభ్యులు మోటం వెంకటేష్,మోటం రాజు,మోటం శ్రీనివాస్,మోటం శ్రీనివాస్, వీణవంక,కనపర్తి రెండు గ్రామాల మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేరనున్న వేలా.. పేదోడి ముఖంలో చిరునవ్వు

● పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు ఎమ్మెల్యే భూపతి రెడ్డి

● ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రాష్ట్రంలో ప్రజా పాలన ● 375 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 జనంసాక్షి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలన అందిస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.ప్రతి పేద కుటుంబానికి సొంతంగా పక్కా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 375 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ18.75 కోట్ల విలువైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని,గత పాలనలో పేదల అభివృద్ధిని విస్మరించారని ఎమ్మెల్యే విమర్శించారు.పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహిళా సంఘాల ద్వారా అవసరమైన రుణ సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.మహిళలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తోందని,అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళల పేరుతో అమలు చేస్తున్నామని చెప్పారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని ఇప్పటికే 80 శాతం ఇళ్ల నిర్మాణం సైతం పూర్తి చేసుకున్నారని మొదటి విడత కోటాలో మిగిలిన 375 మందికి పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ విడతలో అవకాశం దక్కని అర్హులైన వారికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.రెండో విడతలో మరో 2 వేల పై చిలుకు ఇళ్లు నియోజకవర్గానికి రానున్నాయని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా పక్కా ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, బాలరాజు, భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మార్మోగిన చిన్న వాల్గొట్

### వినాయక నవరాత్రుల్లో ఆధ్యాత్మిక సందడి..

### సత్యనారాయణ వ్రతం, అన్నప్రసాదం



**సిరికొండ, సెప్టెంబర్ 20(జనం సాక్షి ):** చిన్న వాల్గొట్ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.గత 15 సంవత్సరాలుగా గ్రామం లో వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని మండలి నిర్వాహకులు తెలిపారు. ఏటా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి, అజయ్, నిరంజన్, రాకేష్, రింటూ, తన్వేష్, శివ, సతీష్, పండు, వెంకటేష్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.




## కఠినంగా శిక్షించాలి: సర్వగల రవీందర్

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర ప్రసాద్ అరెస్టును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సర్వగల రవీందర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్సీ సెల్ నియోజకవర్గ మాజీ చైర్మన్ సౌధాగర్ అరవింద్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని గుర్తు చేశారు. అరెస్టు చేసిన అమర ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే రాజ్యాంగ విలువలు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బలరాం, యువసేన అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజు, ప్రచార కార్యదర్శి రవి, గౌరవ అధ్యక్షుడు అంబయ్య, సాయిలు, హన్మండ్లు, అశోక్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి

**ఇందల్వాయి మండలం జనంసాక్షి (20)**

**ఇందల్వాయి మండలంలో** మధ్యాహ్నం సమయంలో దేవి తాండ గ్రామ శివారులో భగవత్ చరణ్ తండ్రి శ్రీనివాస్ వయసు 18 సంవత్సరాలు కులం ఎస్టి లంబాడా వృత్తి స్టూడెంట్ నివాసం దేవి తాండ గ్రామం అను అతను వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో పిడుగు పడటంతో అతన్ని నిజాంబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చనిపోయినాడు అని తెలిసి, తల్లి బాదావత్ సంగీత ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై సుమలత తెలిపారు.



# ఒకే ఊరు ఒకే వినాయకుడు శభాష్ తిర్మన్ పల్లి

### తిర్మన్‌పల్లి గ్రామస్తుల ఐక్యత అభినందనీయం

### గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

### గణేశ్ మండపంలో ఎమ్మెల్యే పూజలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 జనంసాక్షి:** గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఒకే చోట మట్టి వినాయకుడిని ప్రతిష్టించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.ఆదివారం నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్‌పల్లి గ్రామంలో 'ఒకే ఊరు.. ఒకే వినాయకుడు' అనే నినాదంతో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా కలిసి ఒకే మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం ద్వారా ఐక్యత, సోదరభావం, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటారని అన్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా పండుగను నిర్వహించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు.తిర్మన్‌పల్లి గ్రామంపై తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో కూడా తిర్మన్‌పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, వినాయక మండలి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, భాస్కర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు జనార్దన్, పొలసాని శ్రీనివాస్, అంబర్ సింగ్, సంజయ్ రెడ్డి, నరేష్, బాలరాజు, ఆయా గ్రామాల ప్రజలు, వినాయక మండలి నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలి: డీఎస్పీ మధుసూదన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20జనంసాక్షి** హనుమాన్ నగర్ కాలనీలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్‌హెచ్‌ఓ రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులతో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై మాట్లాడారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ డప్పులు, సంప్రదాయ వాయిద్యాలతోనే నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలను పాటిస్తూ భక్తి, బాధ్యత, భద్రతతో నిమజ్జనం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.

**వారం రోజుల్లో చోరీ కేసు ఛేదించిన పోలీసులు**

హనుమాన్ నగర్ కాలనీలో గతంలో జరిగిన చోరీ ఘటనలో నాలుగు తులాల బంగారం, పది తులాల వెండి అపహరణకు గురయ్యాయి. ఈ ఘటనపై దేవునిపల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. కేవలం వారం రోజుల్లోనే కేసును ఛేదించి చోరీకి గురైన బంగారం, వెండిని రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.చోరీ కేసును త్వరితగతిన ఛేదించి సొత్తును రికవరీ చేసిన పోలీసులకు హనుమాన్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్, డీఎస్పీ మధుసూదన్, సీఐ శ్రీధర్, ఎస్‌హెచ్‌ఓ రంజిత్‌లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొట్టు శీను, శంకర్, లక్ష్మారెడ్డి, గోపాల్ రావు, సతీష్‌రెడ్డి, నారాయణరావు, నాగరాజు, సుదర్శన్, గంగాధర్ నాయక్, చిన్న శంకరప్ప, రాజమౌళి, గంగాధర్, సీతారాములు, రామ కృష్ణయ్య తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కవులకు ప్రశంసలు..

**కామారెడ్డిజిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(జనంసాక్షి )** కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రభుత్వ కళాశాలలో రాజనీతిశాస్త్ర లెక్చరర్‌గా పనిచేస్తున్న ఉమారాణి, అలాగే అంగన్‌వాడీ టీచర్‌గా సేవలందిస్తున్న ఉమారాణిలు సాహిత్య రంగంలోనూ తమ ప్రతిభను చాటుకున్నారు.సాహిత్య, సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ గురువు ఆధ్వర్యంలో 'అక్షర నీరాజనం' శీర్షికన నిర్వహించిన కవితా పోటీల్లో వారు ఉత్తమ కవితలను రచించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ కవితలు రాసిన కవులను సంస్థ జాతీయ కార్యదర్శి కొల్లి రమాదేవి అభినందించారు. అనంతరం ప్రశంసా పత్రాలను అందజేసి, సాహిత్య రంగంలో వారు చేస్తున్న కృషిని కొనియాడారు.



సామాజిక స్పృహ, సాహిత్య అభిరుచితో కవిత్వం ద్వారా తమ భావాలను సమాజానికి చేరవేస్తున్న కవులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# పారిశుద్ధ్యం..అస్తవ్యస్తం.!

**డ్రైనేజీలు చెత్తకుప్పలే..**
**కంపుకొడుతున్న కాలనీలు**
**పిచ్చిమొక్కలు పెరిగి దోమల స్వైరవిహారం..**
**అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**



సదాశివనగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయి. గ్రామంలోని పలు కాలనీల్లో డ్రైనేజీలు మురికి, చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. రోడ్ల వెంట పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగించక పోవడంతో మురుగు నీరు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఊరు మధ్యలోని మంచినీటి ట్యాంకు వద్ద నుండి నీళ్లను తీసుకెళ్తుంటారు. డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకపోయి దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడు తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే విషజ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ ఉందా? లేదా? అనే ప్రశ్నను గ్రామస్తులు అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న పారిశుద్ధ్య సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సమస్యలు కనిపిస్తున్నా చర్యలు తీసుకునే వారు కరువయ్యారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పిచ్చిమొక్కలను శుభ్రం చేయడంతో పాటు క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# వినాయక నవరాత్రుల అన్నదాన కార్యక్రమం

**వినాయక నవరాత్రుల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనంసాక్షి) వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 38వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ బొజ్జ గణపయ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. భక్తిభావంతో పాటు సామాజిక దృక్పథంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించుకోవడం ప్రజల మధ్య ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, స్థానిక నాయకులు అమీర్, చెన్నం రమేష్, దామోదర్, సోహిల్, శ్రీకాంత్, వేణు, ప్రశాంత్, గణేష్, శేఖర్, నరేందర్, అనిల్, నర్సింలు, అక్షయ్, సుధీర్, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మన గుండారం వీడియో సాంగ్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**గ్రామం అందాలను వర్ణిస్తూ వీడియో సాంగ్**
**నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 జనంసాక్షి: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామానికి చెందిన యువకులు గ్రామం యొక్క అందాలు, విశిష్టతను తెలుపుతూ రూపొందించిన వీడియో సాంగ్ ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ దీపక్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువకులు అన్ని రంగాల్లో రాణించాలని సూచిస్తూ.. వీడియో సాంగ్ ను తిలకించారు. గ్రామం యొక్క విశిష్టత, ప్రకృతి అందాలు, గ్రామ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా కలయికతో ఉన్న పాటను అద్భుతంగా చిత్రీకరించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాట రచయిత రాజలింగం, కొరియోగ్రాఫర్ రవి, డి ఓ పి, ఎడిటింగ్ మైకెల్, నృత్య బృందం సభ్యులు రవి, సుభాష్,సింగర్ కమిటీల నందకిషోర్,నిర్మాత సర్పంచ్ గంగాధర్,దీపక్ రెడ్డి, పాలకవర్గం,వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా మాదిగ మహిళా సమైక్య అధ్యక్షురాలిగా బానాపురం లావణ్య నియామకం

**హర్షం వ్యక్తం చేసిన నాయకులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనంసాక్షి) ఎంఆర్పీఎస్ అనుబంధ విభాగమైన మాదిగ మహిళా సమైక్య (ఎంఎంఎస్) కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా బానాపురం లావణ్య నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదివారం అధికారికంగా ప్రకటించినట్లు మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గుమ్ముట్టు పద్మ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్, మాదిగ మహిళా సమైక్య నాయకులు మరియు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ లావణ్యకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బానాపురం లావణ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ మహిళా సమైక్య ద్వారా మహిళలందరినీ ఒక తాటిపైకి తెచ్చి, వారి హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూనే, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు మాదిగ మహిళా సమైక్య వారికి బలమైన అండగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ మహిళలను చైతన్యవంతం చేస్తూ, సమైక్యతను మరింత బలోపేతం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని లావణ్య ధీమా వ్యక్తం చేశారు. లావణ్య నియామకం పట్ల నాయకులు మరియు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె నియామకం జిల్లాలో మహిళా ఉద్యమానికి మరింత ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## వినాయక నవరాత్రుల సందర్భంగా ఘనంగా అన్నదానం

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ కాళ్ల గణేష్ రాజమణి..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి) వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 41వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ కాళ్ల గణేష్ రాజమణి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కాళ్ల గణేష్ రాజమణి మాట్లాడుతూ బొజ్జ గణపయ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. భక్తిభావంతో పాటు సామాజిక దృక్పథంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాళ్ల గణేష్, రాజేష్, యూత్ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ

**వైశ్య సంఘం గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 జనంసాక్షి: ఇందూరు వైశ్య సంఘం వినాయక మండపాల్లో నిర్వహించే స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గంజ్ లో గల పట్టణ వైశ్య సంఘంలో "ప్రసాద్ పార్టీ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు నడపడంలో వైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. వైశ్యులంతా ఏకతాటిపై నడిచి ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 55 సంవత్సరాలుగా తాను ప్రసాద్ పార్టీకి హాజరవుతున్నానని గుర్తు చేశారు. యువజన సంఘం కమిటీ వినాయకుని ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. సంఘంలో 82 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరింత అద్భుతంగా ఉత్సవాలని నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో వైశ్య సేవా సంఘం గణేష్ మండలి అధ్యక్షుడు శివకుమార్ గుప్తా, పట్టణ వైశ్య సంఘం ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మోటూరి మురళి గుప్తా, అర్వపల్లి పురుషోత్తం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ఆయా అనుబంధ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## మహాజన సోషలిస్టు పార్టీ మహిళా సమాఖ్య నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా కాసూరి సుధా మాదిగ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 జనంసాక్షి: మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) మహిళా సమాఖ్య నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్‌గా కాసూరి సుధ మాదిగ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అధికారికంగా ప్రకటించినట్లు మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్టు పద్మ ఆదివారం తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, మహిళా సాధికారత ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎంఎస్‌పి అధిష్ఠానం.. కాసూరి సుధకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన ఇంచార్జ్‌కు ఘనంగా అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో గురుతర బాధ్యతలు అప్పజెప్పినందుకు మందకృష్ణ మాదిగకు కాసూరి సుధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిష్ఠానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి పార్టీ నిర్మాణానికి, మహిళా బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పడానికి తన నాయకత్వం ఎంతగానో దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

జనంసాక్షి

# సెర్ప్..మెప్మా విలీనానికి అనేక అడ్డంకులా..!

- ప్రభుత్వం జీఓ ఇచ్చినా ముందుకు సాగని ప్రక్రియ..
- ఇరుశాఖల అధికారుల మధ్య కుదరని సమన్వయం..
- ఉద్యోగుల విలీనంలోనూ సమస్యలు సృష్టిస్తుంది ఎవరు..
- స్కీంలలో తేడాలు, సాంకేతిక సవాళ్లతో విలీన ప్రక్రియకు ఆలస్యమా..
- ఇప్పటికే కమిటీ ఏర్పాటు చేసిన సర్కారు, కమిటీ కాలయాపన ఎందుకు..
- మెప్మా ఉద్యోగులకు పే-స్కేల్ జీఓ అమలుకు జాప్యం ఎందుకు..?
- ఫట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్) సంస్థలను విలీనం చేసేందుకు చేపట్టిన ప్రక్రియకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం జీవో ఇచ్చినా ఈ ప్రక్రియ ముందుకు ఎందుకు సాగడం లేదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జిలు) ద్వారా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని,ఈ రెండు సంస్థలను ఏకం చేస్తే ప్రభుత్వ లక్ష్యాలతోపాటు కోటి మంది మహిళలను కోటీశ్వరుల చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేరుతుందని అధికారులు భావిస్తున్నారని, కానీ శాఖల మధ్య సమన్వయ లోపం, ఉద్యోగుల విలీనంలో సమస్యలు, స్కీమ్లలో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక అడ్డంకులతో ఈ ప్రక్రియకు ఆటంకాలతో పాటు అనేక సవాళ్లు ఏర్పడుతున్నాయనే సాకుతో మెప్మా ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను సమన్వయంతో ఒకే వేదిక నుంచి అమలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. సెర్ఫ్ గ్రామీణాభివృద్ధి శాఖ (పంచాయతీ రాజ్) కింద పనిచేస్తుండగా, మెప్మా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ (పట్టణాభివృద్ధి) పరిధిలో ఉంది. ఈ రెండు శాఖలు వేర్వేరు ఆదేశాలు, పరిపాలనా విధానాలను అనుసరిస్తున్నాయి. సెర్ప్ గ్రామీణ ప్రాంతాల్లో 47 లక్షలకు పైగా స్వయం సహాయక సంఘాలను నిర్వహిస్తుండగా, మెప్మా పట్టణ ప్రాంతాల్లో 1.70 లక్షల సంఘాలను పర్యవేక్షిస్తున్నదని, సెర్ప్ సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు, గృహ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారిస్తుండగా, మెప్మా సంఘాలు పట్టణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి,సేవా రంగం,వాణిజ్య కార్యకలాపాలపై ఆధారపడుతున్నాయని, మెప్మా పట్టణ స్వయం ఉపాధి కార్యక్రమం (యూఎస్‌ఈపీ), అర్బన్ విమెన్ సెల్ఫ్-హెల్ప్ ప్రోగ్రాం (యూడబ్ల్యూఎస్పీ) లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు.రుణాల వడ్డీ రాయితీలు, లబ్ధిదారుల ఎంపిక ప్రమాణాలు, అమలు విధానాలు వేర్వేరుగా ఉన్నాయని, మెప్మా ద్వారా రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు అందిస్తుండగా,సెర్ప్ ద్వారా గ్రామీణ సంఘాలకు రూ.5 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారని,ఈ రెండింటిని కలపడం ద్వారా మహిళా సాధికారత,స్వయం ఉపాధి, బ్యాంకు రుణాలు, ఆర్థిక స్వావలంబన, ఇతర కార్యక్రమాల అమలు లాంటి లక్ష్యాలను సాధించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది.అలాగే, సంఘాలకు బ్యాంకు రుణాలు,ఆర్థిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సౌకర్యాలు ఒకే వేదిక నుంచి అందనున్నాయి. డిజిటల్ ప్లాట్ఫామ్ల ద్వారా సంఘాల పర్యవేక్షణ,ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించవచ్చు.ఉద్యోగుల విలీనంలో సమస్యలఉంటాయని ఈ రెండు సంస్థల మెర్జింగ్ ప్రక్రియలో ఉద్యోగుల విలీనం అనేది మరొక సమస్య వస్తుందని భయంతో సెర్ప్లో సుమారు 3,872, మెప్మాలో 2 వేల మంది దాకా ఉద్యోగులు పని చేస్తున్నారని,పట్టణాల్లోని మెప్మా రిసోర్సుపర్సన్స్కు నెలకు రూ.6 వేల వేతనం చెల్లిస్తుంటే, సెర్ప్ ఆర్పీలకు నెలకు రూ.5 వేల చొప్పున ఇస్తున్నారు. ఒకవేళ ఈ రెండు గ్రూపులు కలిపితే జీతాలు పెరుగుతాయా? తగ్గుతాయా? అనే క్లారిటీ లేదు. జీతాలు, పదోన్నతులు, సీనియారిటీ బదిలీలు పని పరిస్థితులు వంటి అంశాల్లో తేడా రావచ్చని వెనుకడుగు వేస్తున్నారుఅధికారుల కేడర్ తగ్గుతుందనే భావనతో కొంతమంది ఉద్యోగులు ఈ ప్రక్రియకు ఒప్పుకోవడం లేదని ప్రచారం కొనసాగుతుంది.ఈ కమిటీ ఎందుకు కాలయాపన చేస్తుంది, మెప్మా ఉద్యోగులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు,ఏండ్ల తరబడి చిన్న చిన్న జీతల నుండి పనిచేస్తున్న జీతాభత్యాలు పెరుగక ఉద్యోగ భద్రత లెక చాలి చాలని జీతాలతో దుర్భర జీవితాలను గడుతున్నారని మెప్మా ఉద్యోగులను సెర్ప్ ఉద్యోగులతో సమానంగా గుర్తింపు కల్పించాలని దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# సింగరేణి ఉద్యోగికి నేషన్ బిల్డర్ అవార్డు..




**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఉద్యోగి జాతీయస్థాయి జానపద కళాకారులు కోలిండియా కల్చరల్ గోల్డ్ మెడలిస్ట్ జీడీకే.ఓసీపీ-3లో ఈపీ ఫిట్టర్‌గా పనిచేస్తున్న కనకం రమణయ్య గత 40 సంవత్సరాలుగా కళా రంగంలో సేవ చేస్తున్నందుకు ఆయన సేవను గుర్తించి రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ వారు టీచర్స్ ఫెసిలిటేషన్ కార్యక్రమంలో జాతి నిర్మాణంలో గురువులుగా కళారంగంలో విశిష్ట సేవలందిస్తున్నందుకు నేషన్ బిల్డర్ అవార్డును రోటరీ క్లబ్ ఆఫ్ మెగాసిటీ హైదరాబాద్ ఈవెంట్ చైర్ ఆర్గనైజర్ డాక్టర్ గుండ్రరోసి తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ కళాకారులు గుండ్ర కృపాదానం,కళారవళి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సీనియర్ కళాకారులు విష్ణుదాస్ గోపాల్‌రావు చేతులమీదుగా నేషన్ బిల్డర్ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ ఆఫ్ మెగా సిటీ హైదరాబాద్, సంకల్ప ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో హైదరాబాద్ మాదాపూర్‌లోని రీజినల్ కల్చరల్ సెంటర్లో జరిగింది.ఇందులో 33 జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు కళా క్రీడా విద్యా ఉద్యోగ రంగాలకు సంబంధించిన 82మందిని నేషన్ బిల్డర్ అవార్డులతో సన్మానించినారు.పెద్దపల్లి జిల్లా నుండి సింగరేణిలో పనిచేస్తూ సింగరేణి కళా కార్యక్రమాలలో ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ రకాల కార్యక్రమాలతో ఎంతోమందికి కళా రంగంలో స్ఫూర్తిగా సాంస్కృతిక గురువుగా నిలుస్తున్న కళాకారులు కనకం రమణయ్యను ఈ అవార్డుతో సత్కరించడం చాలా అభినందనీయం.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి కళాకారులు గోదావరి కళా సంఘాల సమాఖ్య కళాకారులు కనకం సంక్షేమ సంఘం సభ్యులు సహ ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులు రమణయ్యకు శుభాకాంక్షలు తెలియజేసినారు.తనను నేషన్ బిల్డర్ అవార్డుకు ఎంపిక చేసిన తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గుండ్ర కృపాదానంకు, రోటరీ క్లబ్ హైదరాబాద్ బాధ్యులు డాక్టర్ గుండ్ర రోసికి, అధ్యక్షులు ఎంజే ఎం రామలింగారెడ్డికు రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోం..

◆ నూతన లైట్లు కార్పోరేషన్ కొనుగోలు చేయవచ్చు.. ◆ రూ.30లక్షలతో సెల్‌ఫోన్లకు బదులుగా..రూపాయి అంత్యక్రియలు ప్రారంభించండి..◆ కౌన్సిల్‌లో పాలకపక్ష, అధికారుల నిరంకుశ విధానాన్ని ఎండకడుతాం..◆ సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య..




**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ఆరు మాసాల తర్వాత ఎట్టకేలకు సెప్టెంబర్ 25న నిర్వహిస్తున్నట్టుగా ఎజెండా ప్రతులు రావడం జరిగిందని, ఇన్ని రోజుల తర్వాత సమావేశం నిర్వహిస్తున్నప్పటికీ ప్రజల పట్ల ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి కంటే కూడా ప్రజాధనాన్ని ఎలా దోచుకోవాలి ఏ విధంగా కమిషన్లు రాబట్టుకోవాలి అనే విధంగా ఎజెండాను రూపొందించారు తప్ప ప్రత్యక్షంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోం అని సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఎజెండా అంశాలపై స్పందించిన సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశా ఎజెండాను పరిశీలిస్తే కార్పొరేషన్‌లోని 60 డివిజన్లో సద్దుల బతుకమ్మ సందర్భంగా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసేందుకుగాను కిరాయి ప్రతిపాదికన 22 లక్షల రూపాయల బిల్లును పెట్టడం జరిగింది సుమారు ప్రతి డివిజన్లో 20సెంటర్లలో బతుకమ్మ ఆడుకుంటారని భావించిన 60 డివిజన్లకు 1200 లైట్లు అవసరం పడ్డా కూడా ఒక్కో లైటుకు 2000 రూపాయలు వేసుకున్న 24 లక్షల రూపాయలకు కొత్త లైట్లు సొంతంగా కార్పొరేషన్ కొనుగోలు చేయవచ్చు మరి ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు జేబులు నింపడానికి 22 లక్షల రూపాయలు వెచ్చించి కిరాయి ప్రతిపాదికన లైట్లు ఏర్పాటు చేద్దామని బిల్లులు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. అంతేకాకుండా రామగుండం కార్పొరేషన్ కార్యాలయం రిపేర్ నిమిత్తం 20లక్షలు, కార్పొరేటర్లకు మొబైల్ ఫోన్ల కోసం30 లక్షల రూపాయలను కేటాయించడానికి ఎజెండా రూపొందించడం జరిగింది.కార్పొరేషన్ అధికారులు పాలక పక్షాలు చేస్తున్న అవినీతిని మభ్యపెట్టడానికి కార్పొరేటర్లకు మొబైల్ ఫోన్లో పథకం పెట్టడం ప్రజా ధనాన్ని దుర్వినియోగపరచడమేనని విమర్శించారు. సుమారు 70-80 లక్షల రూపాయల నిధులు ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని వాటి మీద పెట్టకుండా సద్వినియోగం చేయాలని కోరారు. మేయర్ గారికి గెలిచిన మొదటి రోజే సీపీఐగా ఒక రూపాయి అంత్యక్రియ పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని, కానీ ఇప్పటివరకు కార్పొరేషన్ కార్యాలయ అధికారులకు పాలకులకు సోయి లేదని ఇప్పటికైనా ఆ 30 లక్షల రూపాయలతో ఒక్క రూపాయి అంతక్రియల పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ఈ పథకం ద్వారా కార్పొరేషన్ పరిధిలోని పేద బడవు బలహీన వర్గాల ప్రజలకు వారి కష్ట సమయంలో కొంత ఊరటనిచ్చిన వాళ్ళమవుతామని పేర్కొన్నారు.నర్సరీలో ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను నర్సరీ నుండి తొలగించి ఇతరత్రా పనులను వాళ్లను నియమించి,ఇప్పుడు వన మహోత్సవం పేరిట వర్షాకాలం పూర్తి కావాల్సి వస్తున్న సమయంలో 64లక్షల రూపాయలు కేటాయించడానికి కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి తప్ప చిత్తశుద్ధితో కాదని దుయ్యబట్టారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటిక అత్యంత దుర్భేద్యంగా చెట్లు పెరిగి చీకటిగా ఉందని పోరాటం చేసినప్పటికీ ఇప్పటివరకు కనీసం స్పెషల్ డ్రైవ్ కూడా నిర్వహించకపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. రామగుండం కార్పొరేషన్ కి 2024 లో కేటాయించిన నిధులు లాప్స్ అయినందున అప్పుడు జరిగిన పనులకు ఇప్పుడు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు 50 లక్షల రూపాయలు చెల్లించడానికి ఎజెండా రూపొందించడం సరైన పద్ధతి కాదని మంజూరైన 62 లక్షల నిధులు లాప్స్ కావడానికి గల కారణాలు అందులో అధికారుల తప్పిదమా కాంట్రాక్టర్ల తప్పిదమా పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు రామగుండం కార్పొరేషన్ ప్రజలు చెల్లించే పన్నులకు సార్థకత లభించేలా ప్రతి రూపాయికి విలువ పెరిగేలా పనులు కేటాయించాలి తప్ప పాలకులు అధికారులు తమ జేబులు నింపుకునే విధంగా పనులను కేటాయించకండి అని ప్రజా సొమ్ము దుర్వినియోగం చేస్తే పోరాట రూపంలో పాలకులకు బుద్ధి చెప్తామని సూర్య హెచ్చరించారు.



# లక్ష్మీగణపతి హోమంతో భక్తిమయం..

## - శ్రీసంజీవాంజనేయ స్వామి దేవాలయంలో గణేష్ నవరాత్రోత్సవాలు..

## - భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..అన్నదానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ జీఎం కాలనీలోని శ్రీసంజీవాంజనేయ స్వామి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ గణపతి హోమాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.హోమ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.హోమం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, నైవేద్యాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.